సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
పేజీలు : 8
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 284 పేజీలు: 8 గురువారం 27-2-2025 వెల: 5/రూ -

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

# శివరాత్రి వేళ ముక్కంటి వైభవం



శ్రీశైలం, శ్రీకాళహస్తిలో బ్రహ్మోత్సవాలు

భక్తులతో కిక్కిరిసిన పంచారామ క్షేత్రాలు

సందడిగా మారిన కోటప్పకొండ 2లో

శివనామ స్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు



# పోసాని అరెస్ట్

- హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీసులు
- జనసేన నేత ఫిర్యాదుపై పోసాని మీద కేసు
- ఏపీ వ్యాప్తంగా ఇప్పటికే పదికిపైగా కేసులు
- వైసీపీ అధికారంలో ఉండగా నోటిదురుసు
- అప్పట్లో ఫిర్యాదులపై స్పందించని పోలీసులు
- అరెస్టు వేళ పోలీసులతో పోసాని వాగ్వాదం

అమరావతి: వైసీపీ అధికారంలో ఉండగా... టీడీపీ, జనసేన అగ్రనేతలపై పిచ్చిపిచ్చిగా రెచ్చిపోయి, అడ్డూ అదుపూ లేకుండా నోరు పారేసుకున్న సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని పోలీసులు అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని మైహోం భూజా అపార్ట్‌మెంట్‌లో ఉన్న పోసాని కృష్ణ మురళి నివాసానికి వెళ్లి... నోటీసులు

మిగతా 2లో

# ప్రాణాలతో తీసుకురావడం కష్టమే!

- సహాయ చర్యల బృందం సభ్యులు, ర్యాట్ హోల్ మైనర్స్ చెబుతున్నదిదే
- టీబీఎం కటింగ్‌కు కంపెనీ ఒప్పుకోక ఇన్ని రోజులు వెలికితీతలో ఆలస్యం?
- మంత్రులతో ఆ కంపెనీ అధినేత భేటీ కటింగ్‌కు నిర్ణయం.. గ్యాస్ కట్లర్లు సిద్ధం.. నేడు రానున్న ప్లాస్మా కట్టర్ సహాయక చర్యలు రేపటితో పూర్తి
- దేశంలోని టన్నెల్ నిష్ణాతులందర్నీ రప్పించి చర్యలు చేపట్టాం
- అత్యున్నత టెక్నాలజీ వినియోగం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి




మహబూబ్‌నగర్, : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో చిక్కుకున్న 8 మంది జాడ ఇప్పటికీ తెలియలేదు. శనివారం ఉదయం 8.30 గంటలకు ఈ ప్రమాదం జరగ్గా దాదాపు ఐదు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నా... వారు ఏ ప్రాంతంలో చిక్కుకున్నారనే విషయంలో ఎలాంటి స్పష్టత రాలేదు. పుష్ కెమెరాలు, ప్రోబోస్కోపలు వినియోగించడంతో పాటు సోనార్ ద్వారా సంకేతాలు కనుక్కోవాలని ప్రయత్నించినా ఇప్పటివరకు వారి ఆచూకీ తెలియలేదు. దీంతో వారిని రక్షించి బయటకు తీసుకురావడంపై ఆశలు ఆవిరవుతున్నాయని సహాయ చర్యల్లో పాల్గొంటున్న ఎన్‌డీఆర్ఎఫ, ర్యాట్‌హోల్ మైనర్స్, ఇతర బృందాల సిబ్బంది అంటున్నారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం, సాయంత్రం మూడు సహాయ బృందాలు లోపలికి వెళ్లాయి. ఒక ఆస్పత్రికి చెందిన కొందరు సిబ్బంది కూడా

మిగతా 2లో



# చర్చకు రాని కులగణన, ఎస్సీ వర్గీకరణ!

## ఐదు అంశాలపై ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతులు

- తెలంగాణ పురోభివృద్ధికి కేంద్రం తరపున తగిన సహకారం అందించండి
- రూ.24,269 కోట్ల వ్యయమయ్యే హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, రీజనల్ రింగ్ రైల్, డ్రైపోర్ట్ మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌కు రూ.20 వేల కోట్ల నిధులు ఇవ్వండి..

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తమ సహకారాన్ని, ఆర్థిక చేయూతను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో మెట్రోరైలు ఫేజ్-2కు అనుమతులు, రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులకు నిధుల మంజూరు, సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతి విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానితో చర్చించేందుకు మంగళవారం రాత్రి ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు బుధవారం ఉదయం మోదీని ఆయన అధికారిక నివాసంలో కలిశారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీలో.. రాష్ట్ర ప్రాజెక్టులకు రావాల్సిన అనుమతులు, నిధుల విషయమై వినతులు

- మిగతా 2వ పేజీలో



# తెలంగాణకు 63 టీఎంసీలు.. ఏపీకి 55

- కృష్ణా జలాలపై 2 రాష్ట్రాల సీఈల ఏకాభిప్రాయం
- మే, జూన్ నెలల్లో నీటి అవసరాలపై నివేదిక
- నేడు కృష్ణా బోర్డు సమావేశంలో తుది నిర్ణయం
- గత రెండ్రోజులుగా హైడ్రామా

అమరావతి, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలను మే, జూన్ వరకు ఎవరెవరు ఎంతెంత వాడుకోవాలో ఆంధ్ర, తెలంగాణ చీఫ్ ఇంజనీర్ల కమిటీ నిర్ధారించింది. పంటలు కాపాడుకోవడానికి, తాగునీటి అవసరాల కోసం తెలంగాణకు 63 టీఎంసీలు, ఏపీకి 55

# అన్ని వర్సిటీల్లో లైఫ్‌సైన్సెస్ కొత్త కోర్సులు

- దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో లైఫ్‌సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు
- ముగిసిన బయో ఏషియా-2025 సదస్సు
- 44 దేశాల నుంచి 4 వేల మంది ప్రతినిధుల హాజరు

హైదరాబాద్, బయో ఏషియా-2025 సదస్సుకు ప్రభుత్వం ఊహించిన దాని కంటే అధిక స్పందన వచ్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బయో ఏషియా చరిత్రలో ఈ ఏడాది సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 44 దేశాల నుంచి 4 వేల మంది ఫార్మా, హెల్త్‌కేర్ పరిశ్రమ లీడర్లు, విధానకర్తలు, ఆవిష్కర్తలు హాజరయ్యారని తెలిపారు. హెచ్ఐసీసీలో బుధవారం బయో ఏషియా-2025 ముగింపు సదస్సులో, అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు. దేశంలోనే తొలిసారి లైఫ్ సైన్సెస్ పాలసీని తేవడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టిందన్నారు. ఫార్మా రంగంలో కంపెనీలు మరిన్ని పెట్టుబడులు పెట్టేలా, ఈ రంగంలో రాష్ట్ర యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో దీన్ని రూపొందిస్తున్నామని తెలిపారు.






# ముగిసిన మహా కుంభమేళా

మహాకుంభ్‌నగర్: ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక వేడుకగా రికార్డుకెక్కిన మహా కుంభమేళా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ముగిసింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాల ఘట్టానికి తెరపడింది. 144 సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. 45 రోజులపాటు వైభవంగా సాగిన పుణ్యక్రతువులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చర్చకు రాని కులగణన, ఎస్సీ వర్గీకరణ!

(మొదటి పేజీ తరువాయి)



సమర్పించారు. వీటిపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్టు భేటీ అనంతరం ముఖ్యమంత్రి తెలిపారు.

**టన్నెల్ ప్రమాదంపై ప్రధాని ఆరా..**

సీఎంతో భేటీ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం, సహాయక చర్యలపై ప్రధాని మోదీ ఆరా తీశారు. టన్నెల్‌లో ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు. గత పదేళ్లుగా టన్నెల్ పనులు నిలిచిపోవడంతో.. నీటి ఊటలు పెరిగి, మట్టి వదులు కావడంతో ప్రమాదం జరిగినట్టుగా ప్రాథమికంగా అంచనా వేశామని సీఎం వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్నవారిని రక్షించేందుకు అన్ని చర్యలు చేపట్టామని.. నిత్యం ఇద్దరు, ముగ్గురు మంత్రులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 12శాఖల అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వివరించారు. చిక్కుకున్న వారిని బయటికి తెచ్చేందుకు కేంద్రం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కాగా ఈ భేటీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు చర్చకు రాలేదు. వీటిపై పూర్తిస్థాయి నివేదికలు అందాకే ప్రధానితో చర్చించాలనే ఉద్దేశంతోనే ఈ అంశాలను ప్రస్తావించనట్టు తెలిసింది.

**ప్రధానికి సీఎం చేసిన వినతులు ఇవీ..**

హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యాన్ని అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తేవడానికి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్%-%2కు అనుమతులివ్వాలి. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్‌లో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదు. నగరంలో ఫేజ్%-%2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కిలోమీటర్ల పొడవైన ఐదు కారిడార్లను ప్రతిపాదించాం. ఈ ప్రాజెక్టును వెంటనే అనుమతించాలి. రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తయినందున.. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని కూడా వెంటనే మంజూరు చేయాలి. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలం. దక్షిణ భాగం భూసేకరణకు అయ్యే వ్యయంలో 50శాతం భరించేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉంది. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉంది. ఈ రైలు పూర్తయితే తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానం సులభం అవుతుంది. ఈ మేరకు రీజనల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలి. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజనల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరం. ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్టులను కలిపేందుకు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, దానికి అనుకొని రైలు మార్గం మంజూరు చేయాలి. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉంది. రాజధాని హైదరాబాద్ నగరం మధ్యలో ప్రవహిస్తున్న దృష్ట్యా.. మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలి. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ%-%గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సాయం అందజేయాలి. బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 222.7 ఎకరాల రక్షణ భూములను బదిలీ చేసేందుకు సహకరించాలి. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు రాగా.. 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయి.

# శివరాత్రి వేళ ముక్కంటి వైభవం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం వేకువజాము నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నదులు, పుష్కరిణిలలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు భోళాశంకరుడిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆదిదేవునికి అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు. అనేకచోట్ల రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. లింగోద్భవ కాలం అనంతరం పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాలు నేత్రపర్వంగా సాగాయి. శ్రీశైలం, శ్రీకాళహస్తి, పంచారామ క్షేత్రాలతోపాటు కోటప్పకొండ త్రికూటేశ్వరస్వామి ఆలయం భక్తులతో సందడిగా మారాయి. 'ఓం నమశ్శివాయ' అంటూ భక్తులు కైలాసనాథుడికి తమ కోరికలను విన్నవించుకున్నారు. %-% సాక్షి నెట్‌వర్క్

**శ్రీశైలానికి వెల్లువెత్తిన భక్తజనం**

శ్రీశైలంలో ఆదిదేవుడి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. దేశం నలుమూలల నుంచి వెల్లువలా తరలివచ్చిన భక్తులతో శ్రీగిరి క్షేత్రం జనసంద్రమైంది. మల్లన్న, భ్రామరీలకు దేవస్థానం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. లింగోద్భవ సమయంలో మల్లన్నకు పాగాలంకరణ జరిపారు. పండితులు, ప్రధాన అర్చకులు జ్యోతిర్లింగ మల్లికార్జునుడికి లింగోద్భవకాల



మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి శ్రీకారం చుట్టారు.

శంభో శివ శంభో ఓం నమశ్శివాయ అంటూ భక్తుల శివనామస్మరణ నలుమూలల నుంచి ధ్వనించింది. ప్రకాశం జిల్లా హస్తినాపురానికి చెందిన చేనేత కార్మికుడు పృథ్వి సుబ్బారావు స్వామివారి గర్భాలయ విమాన గోపురాన్ని, ముఖమండపంపై ఉన్న 14 నందులను కలుపుతూ పాగాలంకరణ చేశారు. దబుధవారం అర్ధరాత్రి 12 గంటలకు శివపార్వతులకు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు, పరిమళపూలతో అలంకరించారు. వేదమంత్రాల నడుమ ఆది దంపతులు ఒక్కటైన కల్యాణ ఘడియల్లో క్షేత్రమంతటా శివనామ స్మరణలు హోరెత్తాయి. ప్రభల ఉత్సవం కనుల పండువగా సాగింది. ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండపై వెలసిన త్రికోటేశ్వర స్వామి క్షేత్రం భక్తజనంతో నిండిపోయింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున స్వామి దర్శనం కోసం తరలివచ్చారు. వేకువజామున 3 గంటలకు తీర్థబిందెతో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. త్రికూటాద్రి పర్వతంపై కొలువై ఉన్న మహానందీశ్వరునికి పంచామృతాభిషేకాలు జరిపారు. ప్రభల ఉత్సవం కోలాహలంగా జరిగింది. 20 భారీ విద్యుత్ ప్రభలతోపాటు చిన్న చిన్న ప్రభలు ప్రభల నిధికి చేరాయి. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.సుజాత, జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ కృష్ణమోహన్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రి టీజీ భరత్, ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యేలు పత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవింద్‌బాబు, యరపతినేని శ్రీనివాసరావు, బి.రామాంజనేయులు, కొలికిపూడి శ్రీనివాసరావు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.

# ముగిసిన మహా కుంభమేళా

(మొదటి పేజీ తరువాయి)

చివరి రోజు బుధవారం భక్తుల పుణ్యస్నానాలతో గంగ, యమున, సరస్వతి నదుల సంగమస్థలి కిక్కిరిసిపోయింది. ఒక్కరోజే 1.32 కోట్ల మంది తరలివచ్చారు. హరహర మహాదేవ అనే మంత్రోచ్ఛారణలతో ఈ ప్రాంతమంతా మార్మోగిపోయింది. చివరి రోజు కావడంతో భక్తులపై హెలికాప్టర్ల ద్వారా పూలవర్షం కురిపించారు. ఈ ఏడాది జనవరి 13న పౌష్య పూర్ణిమ రోజు మహా కుంభమేళా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 26 వరకూ 66.21 కోట్ల మందికిపైగా జనం స్నానాలు ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంఖ్య ప్రపంచంలోని చాలా దేశాల ఉమ్మడి జనాభా కంటే అధికం కావడం గమనార్హం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సినీ నటులు మహా కుంభమేళాలో పాలుపంచుకున్నారు. భూటాన్ రాజు సైతం పుణ్నస్నానం ఆచరించారు. మహా కుంభమేళాను విజయవంతం చేయడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈసారి పటిష్టమైన చర్యలు చేపట్టింది. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించింది. డ్రోన్లు, కృత్రిమ మేధ కెమెరాలను రంగంలోకి దించింది. మహాకుంభ్‌నగర్‌లో ప్రత్యేకంగా టెంట్ సిటీని నిర్మించింది. ప్రభుత్వం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్ని అపశ్రుతులు చోటుచేసుకున్నాయి.



# అన్ని వర్సిటీల్లో లైఫ్‌సైన్సెస్ కొత్త కోర్సులు

(మొదటి పేజీ తరువాయి)

రోజుల్లోగా కొత్త విధానాన్ని ప్రకటిస్తామన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామని, దీన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలోని అపార అవకాశాలు రాష్ట్ర యువతకు దక్కేలా అన్ని వర్సిటీల్లో కొత్త కోర్సులు అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ అంశంపై త్వరలో అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీ)తో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఫార్మా రంగంలో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కంపెనీలు ఆసక్తితో ఉన్నాయని, కాలుష్య లేని విధంగా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. వికారాబాద్, జహీరాబాద్‌లో ఇప్పటికే స్థలాలను గుర్తించామని, లగచర్లలో ఫార్మా పరిశ్రమలుకాకుండా పర్యావరణహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని మంత్రి పేర్కొన్నారు. ఇక హెల్త్, ఫార్మా రంగాలకు చెందిన 100మంది నిపుణులు ఆయా రంగాల్లో సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన అంశాలపై బయోఏషియాలో చర్చించారని, ఈ సదస్సులో 200కుపైగా బిజినెస్ టూ బిజినెస్ సమావేశాలు జరిగాయని మంత్రి తెలిపారు. గతేడాది కంటే ఈసారి ఎక్కువ పెట్టుబడులు వచ్చాయన్నారు. అమెరికాకు చెందిన బయో టెక్నాలజీ దిగ్గజం అమ్జెన్ భారీ పెట్టుబడులతో 3వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ ఏడాది సదస్సులో 84 స్టార్టప్స్ పాల్గొన్నాయన్నారు. సంబంధిత రంగంలో అనుభవమున్న 4 పరిశ్రమల సహకారంతో 'సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీ' పేరిట ప్రత్యేక కోర్సును ప్రారంభించామని, మొదటి బ్యాచ్‌లో 140మంది విద్యార్థులు శిక్షణను పూర్తి చేసుకున్నారని మంత్రి తెలిపారు. జీనోమ్ వ్యాలీలో వ్యాక్సిన్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని గతంలో ప్రధాని మోదీ హామీ ఇచ్చార న్నారు. ఈ కేంద్రం ఏర్పాటయ్యేలా సహకరించాలని సదస్సు వేదికపై ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశిస్తూ మంత్రి పేర్కొన్నారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మా రంగాల్లో తెలంగాణ అద్భుతమైన విజయాలను సాధిస్తోందని, రాష్ట్రం ప్రముఖ హెల్త్‌కేర్ హబ్‌గా నిరూపించుకుందని కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. బయో ఏషియా ముగింపు సదస్సులో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. దేశంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్లు, బయోటెక్ పరిశోధనా కేంద్రాలను తెలంగాణ నిర్వహిస్తోందని కొనియాడారు. ఈ రంగంలో తెలంగాణ విజయాలు.. భారత అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, జహీరాబాద్‌లోని ఇండస్ట్రియల్ నోడ్‌తోపాటు బీబీనగర్ ఎయిమ్స్‌తో తెలంగాణ ప్రయోజనం పొందుతోందని తెలిపారు.

భారత ఫార్మా రంగంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35శాతం, బల్క్ డ్రగ్స్‌లో 40శాతం ఆదాయం ఇక్కడి నుంచే వస్తోందన్నారు. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయన్నారు. బయో ఏషియా ముగింపు సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి నైపుణ్యం కలిగిన యువకులు ఆయా రంగాల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# తెలంగాణకు 63 టీఎంసీలు.. ఏపీకి 55

(మొదటి పేజీ తరువాయి)

టీఎంసీలు అవసరమని అంచనా వేసింది. ఈ వివరాలతో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి నివేదిక సమర్పించింది. బోర్డు గురువారం హైదరాబాద్ జలసౌధలో సమావేశమై ఈ నివేదిక ఆధారంగా రెండు రాష్ట్రాలకు కృష్ణా జలాలను ఏ మేర కేటాయించాలో ఖరారు చేయనుంది. వాస్తవానికి మంగళ, బుధవారాల్లో హైడ్రామా చోటుచేసుకుంది. ఈ నెల 24న జరిగిన సమావేశంలో రెండు రాష్ట్రాల తాగు, సాగు నీటి అవసరాల వాస్తవ అంచనాకు రెండు రాష్ట్రాల సీఈలతో బోర్డు కమిటీని వేసింది. అయితే మంగళవారమే వారు భేటీ అవ్వాల్సి ఉండగా.. తెలంగాణ సీఈ హాజరు కాలేదు. దీంతో బుధవారం సమావేశం జరిగింది. తెలంగాణ తరఫున నల్లగొండ చీఫ్ ఇంజనీర్ వి.అజయ్‌కుమార్, ఏపీ తరఫున ఒంగోలు చీఫ్ ఇంజనీర్ బి.శ్యామ్ ప్రసాద్ జలసౌధలో కలిసి.. ప్రస్తుత రబీలో సాగర్ నుంచి ఇరు రాష్ట్రాలకు అవసరమైన సాగునీటితో పాటు జూన్ నెల వరకు తాగునీటి అవసరాలకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేశారు.

# ప్రాణాలతో తీసుకురావడం కష్టమే!

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లినట్లు తెలుస్తోంది. ఒక్కో బృందంలో 26 మంది సభ్యుల వరకు ఉండగా ఉన్నతాధికారులు కూడా లోపలికి వెళ్లి వచ్చారు. బేరింగ్ వెనుకవైపు ఉన్న బేస్ వరకు వెళ్లి వచ్చిన వారు... అక్కడి పరిస్థితి చాలా భయానకంగా ఉందని చెబుతున్నారు. మంగళవారం రాత్రి ర్యాట్ హోల్ మైనర్స్ చాలా దగ్గర వరకు వెళ్లగా అక్కడ మట్టిపై సెగ్మెంట్ బ్లాకులు ఆనుకుని ఉండటంతో మరింత కూలిపోతుందనే ఆందోళనతో తిరిగి వచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో పెద్దఎత్తున సెగ్మెంట్ బ్లాకులు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం)పై పడటంతో బేరింగ్ వెనక భాగం మొత్తం దెబ్బతింది. ఆ తర్వాత ఒత్తిడితో పైపులు, ఐరన్ షీట్లతో వ్యర్థాలు ముందుకు తోసుకువచ్చాయి. ఎయిర్ పంపింగ్, కన్వేయర్ బెల్టు కూడా దెబ్బతిన్నాయి. అయితే మూడో రోజునే కట్టర్లు, జనరేటర్లు లోపలకు తీసుకెళ్లినా ఆ వ్యర్థాలను మాత్రం తొలగించలేదు. వాటిని తొలగించకుండానే చిక్కుకుపోయిన వారి జాడ కనుక్కునేందుకు ప్రయత్నించారు. అయితే ఆ ప్రయత్నాలు ఫలించలేదు. టీబీఎంను కట్ చేయడానికి జయప్రకాశ్ అసోసియేట్స్ యాజమాన్యం కూడా ఇన్ని రోజులూ ఒప్పుకోనట్లు తెలుస్తోంది. భారీ ఖర్చుతో కూడుకోవడం.

# పోసాని అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

అందించి, అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లె ఎస్ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలో నలుగురు పోలీసులు హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీసులను కలిసి... పోసాని కృష్ణ మురళిపై నమోదైన కేసు వివరాలను అందించారు. ఆయన అరెస్టుకు ఎస్కార్ట్ కల్పించాలని కోరారు. దీంతో... రాయదుర్గం ఠాణా నుంచి ఒక ఎస్ఐ, ఒక కానిస్టేబుల్ ఏపీ పోలీసులకు తోడుగా వెళ్లారు. రాత్రి 8.45 గంటల సమయంలో మైహోం భూజాలోని పోసాని నివాసానికి వెళ్లి, ఆయనను అరెస్టు చేశారు. ఆయనను గురువారం రాజంపేట కోర్టులో హాజరుపరిచే అవకాశముంది.

అరెస్టు సమయంలో పోసాని పోలీసులకు సహకరించకుండా వాగ్వాదానికి దిగారు. 'నోటీసులు తీసుకోను. అరెస్టు చేసుకోండి. ఆడవాళ్ల మీద రౌడీయిజం చేస్తారా?' అంటూ నోరు పారేసుకున్నారు. 'మీరెవరు? ఎలా మా ఇంటికి వస్తారు?' అని ప్రశ్నించడంతో... తాము అన్నమయ్య జిల్లా పోలీసులమని ఎస్ఐ భక్తవత్సలం తెలిపారు. అరెస్టు చేస్తున్నాం... సహకరించండి అని కోరారు. "ముందు నాకు నోటీసు ఇవ్వండి. నేను ఆస్పత్రికి వెళ్లి ట్రీట్‌మెంట్ చేయించుకుని... తర్వాత మీ దగ్గరికి వస్తాను" అని పోలీసులకు సూచించారు. అలా కుదరదని, అరెస్టుకు సహకరించకపోతే తమ డ్యూటీ తాము చేయాల్సి వస్తుందని పోలీసులు స్పష్టం చేశారు. 'మా ఇంట్లోకి వచ్చి నన్నే కోఆపరేట్ చేయమంటారేంటి' అని పోసాని వారిని నిలదీశారు. కేసు నమోదైతే కశ్మీర్‌కైనా వెళ్లి అరెస్టు చేసే అధికారం ఉంటుందని సదరు అధికారి స్పష్టం చేశారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
# అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
గురువారం 27 -2-2025



## స్కందపురి సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు అస్త్రం ప్రతినిది :** కందుకూరు పట్టణంలోని మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గంగా పార్వతీ సమేత స్కందపురి సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ అధికారులు, వేద పండితులు ఎమ్మెల్యేరికి ఘన స్వాగతం పలికారు.స్వామి వారి దర్శనానంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు అందజేశారు.ఎమ్మెల్యే ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనం తీర్థప్రసాదాలు అందేలా చూడాలని ఆలయ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామామల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి సుధీర్, ముచ్చు వేణు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ నెల ఉమ్రా యాత్ర. విజయవంతం చేయాలి



**సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి :** ఉమ్రా యాత్రకు వెళుతున్న సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ లు షేక్ మహబూబ్ బాషా, మహబూబ్ బేగ్ లను స్థానిక మక్కా మసీద్ లో సింగరాయకొండ లోని ముస్లిం పెద్దలు దువా కార్యక్రమం నిర్వహించారు. పవిత్ర రంజాన్ నెల మాసంలో మక్కా మదీనా పట్టణమునకు రంజాన్ నెల మొత్తం ఉమ్రా కార్యక్రమానికి బయలుదేరుతున్న ఏఎస్ఐలను స్థానిక మసీద్ పెద్దలు మౌలానా సలీం హఫీస్ షేక్ సమీవుల్లా, ముహిబుల్ రెహమాన్, ముస్లిం ప్రజలు దువా కార్యక్రమం నిర్వహించినారు.సింగరాయకొండ పోలీస్ స్టేషన్ నందు గత కొన్ని సంవత్సరాలుగా పనిచేయుచున్న ఏఎస్ఐలు ఇద్దరుసింగరాయకొండ పట్టణం నుండి మక్కా, మదీనా యాత్రకు ఎంతో శుభమని, అల్లా వారి యొక్క ఉమ్రా యాత్రను విజయవంతం చేయాలని దువా చేసినారు. ఈ దువా కార్యక్రమములో సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర సిబ్బంది ఏ ఎస్ఐ శేషారెడ్డి, రైటర్ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంపొందించాలి

## ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి







**ఒంగోలు అస్త్రం ప్రతినిధి:** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఒంగోలు పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ప్రకాశం జిల్లా సిఎస్పురం మండలంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయానికి పూజలు చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అన్న సమారాధనను ప్రారంభించిన చెవిరెడ్డి, దద్దాల. మాట్లాడుతూ సనాతన ధర్మం వల్ల ప్రస్తుత సమాజంలో భక్తి భావన ప్రతి ఒక్కరిలో ఉందని, రానున్న సమాజానికి యువతకు భక్తి భావన కలిగే విధంగా కృషి చేయడమే కాకుండా ప్రతి ఒక్కరికి దైవభక్తిపై శ్రద్ధ కనబరిచిన చూడాలన్నారు. ఈ సందర్భంగా అన్న సమారాధనకు సహకరించిన మేకల శ్రీనివాసుల యాదవ్ సిఎస్పురం జడ్పిటిసి సాయి కృపా డెవలపర్స్ కేతనబోయిన శ్రీనివాసులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 200 పోలీస్ అధికారులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది కృషి చేయలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,ఐపీఎస్



**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల :** ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది కృషి చేయలని ఎన్నికల విధులునిర్వహించేఅధికారులకు,సిబ్బందికి ఎస్పి సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 41 పోలింగ్ కేంద్రాలో 23,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేల పోలింగ్ ప్రక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ కేంద్రాల వద్ద విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాలోని పోలీస్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 %దీమీూ% ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని,ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన,గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద 163 %దీమీూ% సెక్షన్ అమలులో ఉంది.ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు, ప్రదర్శించవద్దు.. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదు, పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు.5.మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేద్రంలలోకి అనుమతి లేదు.5. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాద్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రకాశం - బాపట్ల
గురువారం 27 -2-2025

# 22,397 మంది గ్రాడ్యుయేట్లు..
# 950 మంది టీచర్లు

## పీఓలు, ఏపీఓలకు ఇప్పటికే శిక్షణ రేపు ఎమ్మెల్సీ పోలింగ్
## ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





అస్త్రం ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల: కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్ల స్థానాలకు ఈ నెల 27 (గురువారం)వ తేదీన ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమవుతుంది. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి అయింది.గ్రాడ్యుయేట్ అభ్యర్థులు 56.. టీచర్ అభ్యర్థులు 15.. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్ స్వీకరించారు. 22,397 మంది గ్రాడ్యుయేట్లు.. 950 మంది టీచర్ ఓటర్లు ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తరువాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు 56 కాగా, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీల్లో ఉన్న అభ్యర్థులు 15 బరిలో ఉన్నారు. జిల్లాలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్స్ కలిపి మొత్తం 185 మందిని కేటాయించారు. జిల్లా పరిధిలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలతోపాటు బోయినపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి మొత్తం 41 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 28, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 13 కేంద్రాలు గుర్తించారు.

**జంబో పోలింగ్ బాక్స్ లు**

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వేములవాడ ఆర్డీవో, సిరిసిల్ల ఇన్ ఛార్జ్ ఆర్డీవోలు రాజేశ్వర్, రాధాభాయి ఐదు రూట్లు, ఐదు జోన్లు గా విభజించి ఐదుగురు సెక్టార్ ల ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం జంబో పోలింగ్ బాక్స్ లు, టీచర్ల ఎన్నిక కోసం రెగ్యులర్ పోలింగ్ బాక్స్ లు వినియోగిస్తున్నారు.

**అధికారులు, సిబ్బందికి శిక్షణ..**

పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, సిబ్బందికి పోలింగ్ పై మరోసారి శిక్షణ ఇచ్చారు. ఓటు వేసే విధానం, బ్యాలెట్ బాక్స్ లు సీల్ వేయడం తదితర అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలి సందీప్ కుమార్ ఝా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.జిల్లాలో గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లు సంబంధిత పత్రాలు వెంట తీసుకొని వెళ్లి తప్పకుండా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి. పోలింగ్ అధికారులు సూచించిన విధంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని 41 ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నాము.

# వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలి: ఎమ్మెల్సీ కవిత

- ఆలయ అభివృద్ధికి కేసిఆర్ హయాంలో 250 కోట్లు ఖర్చు చేశాం
- సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి
- కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం
- రాజన్న సేవలో ఘాటు వ్యాఖ్యాలు చేసిన ఎమ్మెల్సీ కవిత





అస్త్రం ప్రతినిధి వేములవాడ: ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసిఆర్ గారు ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, ఉపాధి లేక సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతుందని ఆవేదన వ్యక్తం.చేశారు.

## అనుమతులు లేకున్నా హడావిడిగా సీసీ రోడ్డు నిర్మాణం



అస్త్రం ప్రతినిధి :ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎగువ మానేర్ కుడికాలువ పై సిసి రోడ్డుకు ఇరిగేషన్ న్అధికారుల అనుమతులు లేనప్పటికీ హడావిడిగా సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఆ ప్రాంత రైతులు కొంతమంది సిసి రోడ్డు వద్దని వ్యతిరేకించినట్లు ఆరోపణలు ఉన్నాయి కొంతమంది వ్యక్తుల సౌభల్యం కొరకు సీసీ రోడ్డు వేస్తున్నట్లు ప్రజలు ముచ్చటిస్తున్నారు. పట్టణంలోని మురుగునీరు అంత కాలువలో కలవడం వల్ల మీరంతా కలుషితమై చెత్త చెదారంతో పిచ్చి మొక్కలతో నిండి సాగు నీరు చివరి ఆయకట్టు వరకు చేరడం లేదు ప్రతి ఏటా చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించడానికి ఇరిగేషన్ అధికారులు లక్షలు వెచ్చిస్తున్నారు. డ్రైనేజీ ప్రక్షాళన కోసం పాలన అధికారి పర్యవేక్షించారు ఇప్పటికీ వరకు ఇలాంటి పనులు చేపట్టలేదు. గ్రామంలో నూతన మురికి కాలువలు సిసి రోడ్లు పనులు ఉన్నప్పటికీ కాలువపై ఆఫ్ కిలోమీటర్ వరకు సిసి రోడ్ పోయడంపై ప్రజలు మాట్లాడుకుంటున్నారు. సంబంధిత ఇరిగేషన్ డిఈ రవికుమార్ వివరణ కోరగా కాల్వపైన సిసికి ఇలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.



## పాకల లో అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం

సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరాయకొండ మండలం పాకల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కళ్యాణం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన పూజారి చదలవాడ చంద్రమౌళి శర్మ ఆధ్వర్యంలో కనుల పండగ జరిగింది. కళ్యాణ మహోత్సవానికి ముందు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తర్వాత కళ్యాణ మహోత్సవం నిర్వహించారు కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా హాజరయ్యారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.

## అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రత

**మహాశివరాత్రి జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



అస్త్రం ప్రతినిధి:వేములవాడ: నిరంతరం సిబ్బందికి వైర్లెస్ సెట్ మహాశివరాత్రి జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ద్వారా సూచనలు చేస్తూ భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా,ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవమహాశివరాత్రి జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్., పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ,క్యూ లైనలో ఉన్న భక్తులకు తో మాట్లాడుతూ వారికి ఇబ్బందులు ఉంటే సిబ్బందితో మాట్లాడుతూ సులభంగా దర్శనం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.జాతరకు తరలివచ్చే వందలాది వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.సీసీ కెమెరాల నిఘా నీడలో మహాశివరాత్రి జాతర.శివరాత్రి జాతర సందర్భంగా దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సుమారు 500 సీసీ కెమెరాలు మరియు పట్టణ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిత్యం పర్యవేక్షణ చేస్తూ అవాంతరాలు జరిగిన ప్రదేశాలలో ,ట్రాఫిక్ అంతరాయం ఉన్న ప్రాంతాల్లో ఉన్న సిబ్బందికి సెట్ కమ్యూనికేషన్ద్వారా సూచనలు చేస్తూ ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 27 -2-2025


# మత్స్య గుండానికి పోటెత్తిన భక్తులు

## వేకువ జాము నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు





**అల్లూరి జిల్లా,హుకుంపేట, అనంతగిరి అస్త్రం ప్రతినిధి:** మఠం మత్స్యలింగేశ్వర స్వామి వారి జాతర మహోత్సవలు సందర్భంగా రెండవ రోజు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేకువజాము నుండి భక్తులు వేలాదిగా తరాలివచ్చి మత్స్యలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పాడేరు ఐటీడీఏ ఇంచార్జి ప్రోజెక్టు అధికారి అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ దంపతులు అలాగే పోలవరం అడ్మినిస్ట్రేషన్ అధికారి వి. అభిషేక్, పాడేరు మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, స్వామి వారిని దర్శించుకోగా ఉత్సవ కమిటీ సభ్యులు వారికి సన్మానించి స్వామి వారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులు మరియు విరాల దాతల సహకారంతో దేవాలయం మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించగా, అంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవ సంఘం అల్లూరి జిల్లా కార్యవర్గం ఆద్వర్యంలో పులిహోర మంచి నీరు పంపిణీ చేశారు. హుకుంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు ఆద్వర్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతిష్ఠ బందోబస్తు చేపట్టారు. హుకుంపేట మండల అభివృది అధికారి, మండల రెవెన్యూ అధికారి, సిబ్బందిని వివిధ స్థలాల వద్ద కేటాయించి వారి విధులను పర్యవేక్షించారు. హుకుంపేట ప్రభుత్వ ఆసుపత్రి, ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆద్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఆర్ డబ్లు అస్ సిబ్బంది భక్తులకు స్నానాలకు నీరు, త్రాగునీరు ఏర్పట్లు చేశారు, ఎలక్ట్రికల్ సిబ్బంది విద్యుత్ అంతరాయం లేకుండా పర్యవేక్షణచేశారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మఠం శాంతకుమారి, ఆలయ కమిటీ సభ్యులు టీ అప్పారావు, ఉత్సవ కమిటీ అధ్యక్షకార్యదర్శులు మినుముల గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, కమిటీ సభ్యులు మఠం రాంబాబు, మఠం సింహాచలం నాయుడు, చెట్టి హరినాథ్, వంతల ఈశ్వర్, సప్పి వాసు, అంగనైని ఆనంద్. మినుముల వాసుదేవ్ పాత్రుడు, కొర్ర జానకిరామ్, తమర్బ కోటిబాబు. పాల్గొన్నారు.



## శివనామస్మరణంతో మార్మోగిన శివాలయాలు

**కొయ్యూరు: అస్త్రం ప్రతినిధి :** కొయ్యూరు మండల కేంద్రంలో శివాలయాలు శివనామస్మరంతో మారు మ్రోగిపోయాయి. మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం 4 గంటల నుంచి పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కమిటీతగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఉదయం 11 గంటల నుంచి భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ వారు మరియు గ్రామ పెద్దలు, ఆలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

## కడుతులలో ఘనంగా హోమ్ జైగో మహోత్సవం



**ముంచంగిపుట్టు, అస్త్రం ప్రతీ నిది :** మండలంలో గల పనసపుట్టు పంచాయితీ, కడుతుల గ్రామంలో హోమ్ జైగో మహోత్సవం ఘనంగా జరిగాయి. ఓలేఖ్ భక్తులు భక్తి శ్రద్ధలతో సోమవారం రాత్రి హోమ యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. హోమ్ జైగో మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సావ కమిటీ 15 రోజుల ముందు నుంచే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి బజ్జంగి కమల, మాజీ సర్పంచ్ జనం ముల్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ప్రతీ యేట హోమ్ జైగో (ఓలెక్ పండగ) భక్తి శ్రద్ధలతో జరుపుకుని మంచి సన్మార్గంలో నడవటం, భక్తి భావంతో మెలగటం ఆనందించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా యువత మంచి నడవడికలో మెలగాలని సూచించారు. ప్రతి సంవత్సరం కడుతుల గ్రామంలో జరుగు ఈ మహోత్సవంలో తమను ఆహ్వానించడం ఆనందంగా ఉందని గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ హోమ్ జైగో మహోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేత ముంచంగిపుట్టు క్రికెట్ జట్టుకు మొదటి బహుమతిగా క్రికెట్ కప్(సీల్డ్)తో పాటు మనీ ప్రైజ్ 9500 రూపాయలు అల్లూరి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి జగబంధు చేతుల మీదుగా అందించారు. ద్వితీయ బహుమతి క్రికెట్ కప్( సిల్డ్ )తో పాటు 7500 రూపాయలు ఎంపిటిసి కమల, మాజీ సర్పంచ్ ముల్య చేతుల మీదుగా బహుకరించారు. ఈ మహోత్సవం సందర్భంగా గ్రామంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అవీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిరసాని లొక్కిరాం, సీతారాం, కిముడు రామదాసు, కిరసాని కోములు, రాజేష్, రామనాయుడు, కృష్ణ, రాజు, దేవదాసు, రాంబాబు, గ్రామస్తులు, ప్రాంత ప్రజలు అధిక పాల్గొన్నారు.



# బలిఘట్టం ఉత్తరవాహినిలో గంగాహారతి వైభవం





**నర్సీపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ఉత్తరవాహినీ నదీ తీరంలో బుధవారం సాయంత్రం మహా శివరాత్రి సందర్భంగా గంగాహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి తనయుడు చింతకాయల రాజేష్ సతీమణి దివ్యశ్రీ రాజేష్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగాహారతి కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఎంతో వైభవంగా కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గంగా హారతిని వీక్షించారు. గంగా మాత పూజలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, పూజారుల వేదమంత్రాల నడుమ హారతులు సమర్పణతో ముగిసింది. భక్తులు హారతిని తిలకిస్తూ భక్తి పారవశ్యంతో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా గంగానదీ పుష్కర గాథను పండితులు వివరించారు.

# పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకట్టుకున్న 'నిమగ్న' నృత్య ప్రదర్శన



పాల్గొన్న వివిధ నాట్య ప్రముఖులు



**విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** విశాఖపట్టణం రామకృష్ణ బీచ్ వద్ద భరతనాట్య ప్రదర్శన అపూర్వంగా ఆకట్టుకుంది. భరతనాట్య రంగంలో ప్రముఖంగా నిలిచిన రమా వైద్యనాథ్ తన బృందంతో కలిసి 'నిమగ్న' అనే ప్రత్యేక నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. భారతీయ సాంప్రదాయ నృత్య వైభవాన్ని ప్రతిబింబిస్తూ, భక్తి, తత్త్వశాస్త్రం, జీవిత సత్యాలను కలగలిపిన ఈ ప్రదర్శన ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా రమా వైద్యనాథ్ మాట్లాడుతూ, "నాట్యం అంటే పరిపూర్ణ సమర్పణ. ఈ కళలో తాను పూర్తిగా లీనమై, ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను కొత్త అనుభూతికి లోనయ్యేలా చేయడమే నా లక్ష్యం" అన్నారు. పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. 'నిమగ్న'లోని ప్రతి అంకం భిన్నమైనదైనా, అందులో దార్శనికత, నృత్యశాస్త్రం, తత్త్వబోధ సమన్వయమై ఉంటాయని రమా వైద్యనాథ్ వివరించారు. "కాశీ ఘట్టంలోని జీవన్మరణ వైభవాన్ని ఈ రూపకంలో ప్రతిబింబించాం. జీవితం, మరణం అనేవి ఒక్కటే అనే సత్యాన్ని ప్రేక్షకులకు అందించడమే మా లక్ష్యం అన్నారు. ఆరేళ్ల వయసులోనే నాట్య సాధన ప్రారంభించిన రమా వైద్యనాథ్, ప్రముఖ నాట్య గురువు యామినీ కృష్ణమూర్తి శిష్యురాలిగా ప్రఖ్యాతిని అందుకున్నారు. సరోజా వైద్యనాథ్ నుంచి నృత్యంలో మరింత పటుత్వాన్ని సంపాదించి, అనేక దేశాల్లో భారతీయ నృత్యాన్ని ప్రదర్శించారు. "నాట్య కళ శాశ్వతమైనది. మేము కేవలం దీనిని అభివ్యక్తం చేసే మాధ్యమం మాత్రమే" అంటూ ఆమె భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రదర్శన ద్వారా యువత నృత్య కళాప్రపంచం వైపు మరలుతుందని, పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సాంప్రదాయ నృత్య ప్రదర్శనలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అద్భుత నృత్య ప్రదర్శన విశాఖ ప్రజలకు అపూర్వానందాన్ని అందించిందనక తప్పదు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ నగర సీపీ శ్రీ శంకరబ్రాత బాగ్చి, గండి బాబ్జీ, సీతంరాజు సుధాకర్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## శివుని ఆశీస్సులు అందరికి ఉండాలి

### శివరాత్రి హోమం చేస్తున్న చేస్తున్న, సర్పంచ్



**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి:** శివుని అశీసులు ప్రతి ఒకరికి ఉండాలాని దారేలా సర్పంచ్ పాండురంగస్వామి శివాలయం లో ప్రతేక పూజలు చేసారు. సాయంత్రం జరిగిన హోమంలో ప్రత్యేకంగా పాల్గొని హోమం ని దిగ్విజయం చేశారు. శివుని ఆశీస్సులతో శివ భక్తులు అందరూ హాయిగా ఉండాలని వారి కుటుంబాల్లో మంచి జరగాలని శివుని ఆశీస్సులు లేకుండా ఏమి చేయలేమని శివ పార్వతుల కలయిక రోజున శివరాత్రి పండుగలో భక్తులు వందలాదిమంది ఉత్సాహంతో భక్తి శ్రద్ధతో రావటం ఎంతో ఆనందకరమని శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుతున్నానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం పంతులు లోహిస్తాసు మత్స్యరాజు స్థానిక ఎంపిటిసి మల్లికార్జున్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు ఆనందరావు ఈశ్వరరావు గోపాల్ శెట్టి పుండరీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com



# పారమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి సంధ్యారాణి





## కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**పాచిపెంట అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పారమ్మకొండ, పాచిపెంట మండలంలో శ్రీ పారమ్మతల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం శ్రీ పారమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అపర శివుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తికరంగా అందాలని, ప్రతీ ఇల్లు శోభాయమానంగా వెలుగొందాలని పారమ్మ తల్లిని వేడుకున్నారు. పారమ్మతల్లి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పారమ్మ కొండ శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి మౌనవ్రతం పాటించి శివార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని ఆరాధనలో పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత బందోబస్తు

**ఎన్నికల పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రత చర్యలు**

**జిల్లాలో 24 పోలింగు కేంద్రాల వద్ద 300 మందితో భద్రత**

**భద్రత ఏర్పాట్లును నిరంతరం పర్యవేక్షించాలి**

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** జిల్లాలో 27 న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతయుతంగా, పారదర్శకంగానిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లాఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను సజావుగా,ప్రశాంతయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్యలుచేపట్టామన్నారు. జిల్లాలోని 24 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసామన్నారు. పోలింగు కేంద్రంకు 200మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు వినియోగించేందుకు వచ్చే ఓటర్లుకు ఇచ్చే స్లిప్స్ పై రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఎటువంటి గుర్తులు లేకుండా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించు కొనేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండాను, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఎన్నికల అధికారులు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులు మినహా ఎవ్వరూ కూడా పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో సెల్ ఫోన్లు, వైర్లెస్ సెట్స్ వినియోగించుకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో ఎవ్వరూ గుమిగూడి ఉండకుండాను, ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు పోలింగు కేంద్రం పరిసరాల్లో ఉండకుండా చూడాలన్నారు. పోలింగు కేంద్రం పరిసరాల్లోకి అనధికార వ్యక్తులు, వాహనాలను రాకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులనుజిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగానిర్వహించేందుకు గాను పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలట్ బాక్స్ లను విశాఖపట్నంకు సురక్షితంగా తరలించే విధంగాను, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు.

# కవిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న ఆలయానికి ఏటా రూ.100 కోట్లు ఇస్తానని చెప్పారు గత బీఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో రాజన్న గుడికి చేసింది ఏమీ లేదని కేసీఆర్ తో పాటు తన లగ్గం కూడా ఇక్కడే అయిందని ఆమె చెప్పడం సిగ్గు చేటన్నారు**



**అస్త్రం ప్రతినిధి :వేములవాడ :**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ రాజన్నను దర్శించుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలన్నీ కాకమ్మ కబుర్లే అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కవిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గత బీఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో రాజన్న గుడికి చేసింది ఏమీ లేదని, కేసీఆర్ తో పాటు తన లగ్గం కూడా ఇక్కడే అయిందని ఆమె చెప్పడం సిగ్గు చేటన్నారు. రాజన్న ఆలయానికి ఏటా రూ.100 కోట్లు ఇస్తానని భక్తులను మోసం చేశారని అన్నారు. ఆలయ అభివృద్ధికి బడ్జెట్లో ఏనాడూ అణాపైసా కేటాయించలేదని, తాము బడ్జెట్ నిధులు కేటాయిస్తామని ఏనాడూ చెప్పకుండానే రూ. 50 కోట్లు కేటాయించినట్లు గుర్తు చేశారు. కవిత ఎవరో చెప్పిన స్క్రిప్ట్ చదివారని, మహాశివరాత్రి వచ్చిదంటే వారు రంగు రంగు బ్రోచర్లతో రాజన్న భక్తులను మోసం చేశారని గుర్తు చేశారు. తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణానికి కనీసం భూ సేకరణ చేయకుండానే వాటిని నిర్మించినట్లు గ్రాఫిక్స్ లో చూపించారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి చొరవతో రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించడం జరిగిందని, రూ. 47 కోట్లతో వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు చేపడుతున్నామని అన్నారు. గుడి చెరువులో, మూలవాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. వచ్చే మహా శివరాత్రి వరకు రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన సమయంలో ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారని, గత ప్రభుత్వంలాగా పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. తమపై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.





## గోపాధ క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** మహాశివరాత్రి పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో అఖండ గోదావరి నది సమీపాన వెలసిన శ్రీ బాల సుందరి సమేత సుందరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు తెల్లవారుజామున ఒంటి గంట నుంచి ప్రారంభమయ్యాయి గోదావరి నది స్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారు దర్శనానికి తరలివచ్చారు. వేలాదిమంది భక్తులు వచ్చి భక్తితో పూజల్లో అభిషేకంలో పాల్గొన్నారు.

## పోటెత్తిన శివాలయాలు

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** మహా శివరాత్రిని పురస్కరించుకుని కొవ్వూరు పట్టణం సుబ్రహ్మణ్యస్వామి స్థానాలు ఘట్టం గోదావరి నది పక్కన వెలసిన శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం వద్ద తెల్లవారుజామున ఒంటిగంట నుంచి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకాలు రుద్రాభిషేక రుద్రహోమములు జరిగాయి శివనామ స్మరంతో వేలాది మంది భక్తులు దర్శనాలు చేసుకున్నారు మహా శివరాత్రిని పురస్కరించుకుని ఎం . వి . అర్. ట్రస్ట్ చైర్మన్ మల్లిన సత్యనారాయణ , శ్రీ హరి రావు ఆలయ కమిటి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ , సాయింత్రం ఆరు గంటలకు శాంతికళ్యాణం , జాగరణ మహోత్సవం , స్వామి వారికి మహా భస్మాభిషేక భస్మర్చన ,108 కేజీల పుష్పాలతో మహా పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ

## సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను

అస్త్రం ప్రతినిధి:ఇల్లంతకుంట మండలం తిప్పాపురం గ్రామంలోనిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి ఎంఆర్ ఎఫ్ ) ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను. తిప్పాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెజ్జంకి తిరుపతి ఆధ్వర్యంలో. తిప్పాపురం గ్రామానికి చెందిన అబ్బసాని ఎల్లయ్య (36000) రూపాయల, దాసరి భాగ్యవ్వ (8000) రూపాయలు బొద్దుల ఆకాష్ (7500) రూపాయలు కు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును లబ్ధిదా రునికి స్థానిక నాయకులతో కలిసి అందచేశారు. లబ్దిదారులు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్. కవ్వంపల్లి. సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధమ్మని మోహన్,జెరిపోతుల కుమార్, మామిండ్ల రమేష్, మేచినేని భాస్కరరావు, లింగాల శంకర్,కొట్టపెల్లి అంజి, బొద్దుల సదానందం అబ్బసాని మధు, జెరిపోతుల సురేష్, బోర్ర నిఖిల్ అబ్బసాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



7
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 27 -2-2025

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల!



भारत निर्वाचन आयोग
Election Commission of India
निर्वाचन सदन
NIRVACHAN SADAN
अशोक रोड, नई दिल्ली-110001
ASHOKA ROAD, NEW DELHI-110001

No. ECI/PN/185/2025

Dated: 24th February, 2025

PRESS NOTE

Sub:- Biennial Elections to the Legislative Councils of Andhra Pradesh and Telangana by the Members of Legislative Assembly (MLAs) to fill the seats of members retiring on 29.03.2025-reg.

The term of office of 10 members of Legislative Councils of Andhra Pradesh and Telangana elected by the Members of respective Legislative Assemblies (MLAs) is due to expire on their retirement on 29.03.2025 as per the following details: -

ANDHRA PRADESH

| S. No | Name of Member | Date of Retirement |
|---|---|---|
| 1. | Krishna Murthy Janga (vacant w.e.f. 15.05.2024) | 29.03.2025 |
| 2. | Duvvarapu Rama Rao | |
| 3. | Parchuri Ashok Babu | |
| 4. | B. Tirumala Naidu | |
| 5. | Ramakrishnudu Yanamala | |

2. The Commission has decided to conduct above mentioned biennial elections to the Legislative Councils of Andhra Pradesh and Telangana by Members of respective Legislative Assemblies in accordance with the following programme:-

| S. No. | Events | Dates |
|---|---|---|
| 1. | Issue of Notification | 03rd March, 2025 (Monday) |
| 2. | Last Date of making nominations | 10th March, 2025 (Monday) |
| 3. | Scrutiny of nominations | 11th March, 2025 (Tuesday) |
| 4. | Last date for withdrawal of candidatures | 13th March, 2025 (Thursday) |
| 5. | Date of Poll | 20th March, 2025 (Thursday) |
| 6. | Hours of Poll | 09:00 am- 04:00 pm |
| 7. | Counting of Votes | 20th March, 2025 (Thursday) at 05:00 pm |
| 8. | Date before which election shall be completed | 24th March, 2025 (Monday) |

**అమరావతి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) విడుదల చేసింది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలను సీఈసీ నిర్వహించనుంది.మార్చి 3న నోటిఫికేషన్ మార్చి 20న పోలింగ్, కౌంటింగ్ జరగనున్నాయి. తెలంగాణలో 5 , ఏపీలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 29తో ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది.తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీలు మహమ్మద్ మహమూద్ అలీ,సత్యవతి రాథోడ్,శేరి సుభాష్ రెడ్డి,ఎగ్గె మల్లేశం,మీర్జా రియాజుల్ హాసన్, ఏపీ నుంచి ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీలు: జంగా కృష్ణమూర్తి,దువ్వాడ రామారావు,పరుచూరి అశోక్ బాబు,బి తిరుమల నాయుడు,యనమల రామకృష్ణుడు. జరగనున్న ఎన్నికల్లో ఈ స్థానాలు భర్తీ కానున్నాయి.

# చికెన్ పై అపోహలు వద్దు

## నిర్భయంగా చికెన్ తినండి: అనకాపల్లి కలెక్టర్



**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** జిల్లాలో బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ లేదని నిర్భయంగా కోడి మాంసం ( చికెన్) తినొచ్చని ఇటువంటి అపోహలు పెట్టుకోవద్దని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి విడుదలైన ప్రకటనలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.అనకాపల్లి జిల్లాలో బర్డ్ ఫ్లూ గానీ, ఆ లక్షణాలు గల కోళ్లు గానీ లేవని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు ధ్రువీకరించినట్లు కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. అందువల్ల ప్రజలు చికెన్, కోడిగుడ్లను నిర్భయంగా తినొచ్చన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన చికెన్ మేళాలో పాల్గొన్న ఆమె పాల్గొని ప్రసంగించారు. 100డిగ్రీల వేడిలో బ్యాక్టీరియా, వైరస్ బతికే అవకాశాలు లేవన్నారు. కావున జిల్లాలో కోడి మాంసం పై ఎటువంటి నిషేధాజ్ఞలు లేవని ప్రతి ఒక్కరు నిర్భయంగా తినవచ్చున్నారు.

# కాశీపురంలో ఘనంగా ఆంజనేయస్వామి తీర్థం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని కాశీపురం గ్రామంలో బుధవారం ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఆంజనేయస్వామిని దర్శించుకున్న వారిలో టిడిపి మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాలలో మహాశివరాత్రి ను పురస్కరించుకొని పేరంటాలమ్మ తీర్థ మహోత్సవాలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా దేముళ్లమ్మ, పేరంటాలు తీర్థ మహోత్సవం

## రసవత్తరంగా ఎడ్ల పరుగు ప్రదర్శన

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బండారు





**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రమైన దేవరాపల్లికి సమీపంలోని ఒడ్డు చింతల కల్లాల వద్ద శ్రీ దేముళ్ళమ్మ పేరంటాలు, తగరంపూడి కల్లాల వద్ద నాగం పేట పేరంటాల తీర్థ మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి .మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి ధూప, దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు జరిగాయి. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, మాజీ సర్పంచులు చల్లా తాతయ్యలు, సిరికి సన్యాసినాయుడు, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం జరిగిన జిల్లా స్థాయి ఎడ్ల పరుగులు ప్రదర్శనలను మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఎడ్ల బళ్ల విజేతలకు రూ. 16 వేలు, రూ. 13 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 5 వేలు, రూ. 4 వేలు, రూ. 3500లు, రూ. 3 వేలు, రూ. 2500 లు, 2000 రూపాయలు చొప్పున ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు వరదపు రెడ్డి లలితా నాయుడు, కె.వి రమణ, డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు ఉన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# గిరిజన విలేకర్ల సంఘం ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

## ప్రారంభించిన జిల్లా అధికారులు

**పాడేరు, హుకుంపేట అస్త్రం ప్రతినిధి :** మహా శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా హుకుంపేట మండలం మఠం గ్రామంలో వెలసిన మత్స్య గుండం మత్స్య లింగేశ్వర స్వామి పుణ్య క్షేత్రం లో ఆంధ్ర ప్రదేశ్ గిరిజన విలేకర్ల సంఘం ఆధ్వర్యంలో పులిహోర మంచినీరు పంపిణీ చేశారు. ముందుగా జిల్లా జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, పూర్వ ఐ టి డి ఏ పీవో, హుకుంపేట మండల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమం లో భాగంగానే ఈ కార్యక్రమన్ని 11 మండలాల నుండి గిరిజన విలేకర్ల సంఘం నుండి అధిక సంఖ్యలో సంఘా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు 200 కేజీలు పులిహోర మంచినీరు పంపిణీ చేశారు. కాగా గిరిజన విలేకర్ల ఆధ్వర్యంలో పులిహోర మంచినీరు పంపిణీ కి జిల్లా అధికార్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి 11 మండలాల నుండి ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అడ్డుమండలో పులిహోర పంపిణీ**

హుకుంపేట మండలం అడ్డుమండ గ్రామంలో వెలసిన ఉమా నిలకంటేశ్వర స్వామి పుణ్య క్షేత్రం లో కూడా ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్లు ఆధ్వర్యంలో పులిహోర మంచినీరు పంపిణీ చేశారు. ఇక్కడ సుమారు 50 జేజీల పులిహోర, మంచినీరు పంపిణీ చేశారు . ప్రతి ఏడాది నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనీ పులిహోర స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన విలేఖర్లకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి పాడేరు, హుకుంపేట మండలాల గిరిజన విలేకర్ల సంఘం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## తాసిల్దార్ ఎస్ ఎన్ వి ప్రసాద్

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ తో పాటు సర్వం సిద్ధం చేసినట్టు తహసీల్దార్ ఎస్ ఎన్ వి ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ27వ తేదిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం లో ప్రభుత్వ పాఠశాల లోపొలింగ్ బూత్ ఏర్పాటు తో పాటు జిల్లా కలెక్టర్ అదేశాలతో ఒక పి ఓ, ఏ పిఓ తో పాటు అబ్జర్వెటర్, నలుగురు పొలింగ్ సిబ్బదితోపాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది నీ నియమించినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు పోలీస్ అధికార్లు పర్యవేక్షణలో బుదవారం సాయింత్రం నుంచే టీచర్స్ ఓటింగ్ కు తగిన అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు.161 మంది ఓటర్లు ఈ బూత్ లో తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు.





# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణం

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** దేవరాపల్లిలోని బీరకలో వెలసియున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలోమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొ బుధవారం స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా మధ్యాహ్నం భారీఅన్న సమారా ధన జరిగింది. భక్తులు యావన్మంది ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామమూర్తి నాయుడు, వార్డు మెంబర్ తామరపల్లి సన్యాసిరావు, సబ్బవరపు మాలిబాబు, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారును విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే స్థానిక రామాలయం వద్ద కొల్లి వారి కుటుంబాలు సింహాద్రి అప్పన్న ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు .అలాగే పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని దేవాలయాలతో పాటు శివాలయాలు మహాశివరాత్రి శోభను సంతరించుకున్నాయి.